Birth Anniversary Celebration of

# Sri Alluri Sita Rama Raju

(Indian Freedom Fighter)

4th July, 2018





## PAPER CLIPPINGS



అల్లూరికి నివాళులర్పిస్తున్న కెబిన్ కళాశాల ప్రిన్సిపాల్ నారాయణరావు, ఉపాధ్యాయులు

### స్ఫూర్తి ప్రదాత అల్లూరి

**వన్‌టౌన్, జూలై 4 :** నేటి తరం అల్లూరి సీతారామరాజు సేవలను స్ఫూర్తిగా తీసుకోవాలని కెబిఎన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. నారా యణరావు అన్నారు. కళాశాల జాతీయ సేవా పథ కం విభాగం ఆధ్వర్యంలో అల్లూరి సీతా రామ రాజు జయంతి వేడుకలను కళా శాల ప్రాంగణంలో బుధవారం నిర్వహిం చారు. విద్యార్థులు దేశ భక్తి విషయంలో అల్లూరిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అల్లూరి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. వైస్ ప్రిన్సి పాల్స్ ఈవర ప్రసాద్, డాక్టర్ కె.నవీన్ కుమార్, అకడమిక్ డైరెక్టర్ పి.ఎల్. రమేష్ సీనియర్ అధ్యాపకులు ఎన్.ఎస్. ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు వి.శేషగిరిరావు, ఎం.సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Thu, 05 July 2018 epaper.andhrajyothy.

### కేబియన్‌లో ఘనంగా మన్యం వీరుడి జయంతి వేడుకలు



చిత్రపటం వద్ద నివాలులర్పిస్తున్న కళాశాల సిబ్బంది

**వన్‌టౌన్, జులై 4 (ప్రభన్యూస్):** పాతబస్తీలోని కేబియన్ కళాశాలలో మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. కళాశాల ఆవరణలో బుధవారం నిర్వహించిన ఈ వేడుకల్లో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. నారాయణరావు పాల్గొని అల్లూరి చిత్రపటానికి ప ూలవమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బ్రిటీష్ సామ్రాజ్య శక్తులకు వ్యతిరేకంగా పోరాట పటిమను ప్రదర్శించి పలువురికి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. మన్యం ప్రాంతాల్లో ప్రజల సంక్షేమానికి, అభివృద్ధికి నాటి బ్రిటీష్ పాలకుల విధానాలకు వ్యతిరేకంగా పోరాటాన్ని కొనసాగించి ప్రాణాలను సైతం త్యాగం చేసిన ధీశాలిగా అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఈ. వరప్రసాద్, డాక్టర్ కే. నవీన్‌కుమార్, అకడమిక్ డైరక్టర్ పీఎల్. రమేష్, సీనియర్ అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికార్లు వి. శేషగిరిరావు, ఎం. సాంబశివరావు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

విజయవాడ ఆంధ్రప్రభ Thu, 05 July 2018 epaper.prabhanews.com/c/30095162



అల్లూరి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ప్రిన్సిపాల్ నారాయణరావు, అధ్యాపకులు

### జాతీయ నాయకుల త్యాగాలు మరువలేనివి

**విద్యాధరపురం, న్యూస్‌టుడే:** స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు జయంతిని పురస్కరించుకొని కేబీఎన్ కళాశాలలో జాతీయ సేవా పథకం విభాగాల ఆధ్వర్యంలో నిర్వహించారు. అధ్యాపక బృందం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి బుధవారం నివాళులర్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ నారాయణ రావు మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు దేశం పట్ల గౌరవం పెంచేందుకు జాతీయ నాయకుల త్యాగాలను తెలుసుకోవాలని సూచించారు. నాయకుల త్యాగాలు మరువలేనివని అన్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ వరప్రసాద్, అధ్యాపకులు నవీన్‌కుమార్, శేషగిరిరావు, సాంబశివరావు, రమేష్ పాల్గొన్నారు.

**EENADU**

## The remarkable services of Alluri

**Dr. V. Narayana Rao Principal KBN College praised the services of Freedom fighter Sri Alluri Seeta Rama Raju. On this occasion Dr. V. Narayana Rao stated that Alluri Seetha Rama Raju waged a relentless was against the British Imperial forces. He fought for the Welfare and Progress of tribals of Manyam region agree the British rulers. He is a role model to the youth of the country. His patriotism should inspire the youth.**